లలితరాగము 17 వ మేళకర్త జన్యము - చాపుతాళము

ప. నన్ను బోవు లలితా వేగమే
చాల నిన్ను నెఱనమ్మి యున్నవాడ గద
భక్తకల్పలతికా ॥న

అ. నినువినా యెవరున్నారు గతి జనని
అతి వేగవచ్చి ॥న

చ. పరాకుచేయకనే వచ్చి కృపసలుపరాదా
మొఱవినరాదా
పరాశక్తి గీర్వాణవందిత పాద
నీ భక్తుడనమ్మ సంతతమును ॥న

చ. సరోజభవ కమలనాభ
శంకర సురేంద్ర వినుత చరితా
పురాణి వాణి యింద్రాణి వందిత
భోగిభూషణుని రాణి ॥న

చ. మదాంధులై యున్న దురాత్మ జనములను
దాతలని పొగడి సదా నే నిట్ల చుట్టి తిరిగితి
చంచలంబన్నియు దీర్చి వరమొసంగి ॥న

చ. సుమేరుమధ్య నిలయ శ్యామకృష్ణుని సోదరి కౌమారి
ఉమా మీనాక్షమ్మ శంకరి
ఓ మహారాజ్ఞి రక్షింప సమయమిది ॥న

Printer friendly pages from Telugu Bhakti Pages http://www.telugubhakti.com
For free downloads join http://groups.yahoo.com/group/TeluguBhaktiPages/